ANDHRA JYOTI VIJAYAWADA Regd No H/VJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

నంపుటి 14
నంచిక 187

విజయవాడ, జనవరి 8, 1974 మంగళవారం

4 పేజీలు
18 పైసలు

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా రు.పై.	పోస్టుద్వారా రు.పై
ఒక నెలకు	5-40	6-00
మూడు నెలలకు	16-20	18-00
ఆరు నెలలకు	31-40	35-00
సంవత్సరానికి	62-80	70-00

సర్క్యులేషన్ మేనేజర్,
'ఆంధ్రజ్యోతి' పో. బా. నెం.712 – విజయవాడ-10.

File Copy Dept. of Information and Public Relations, Govt. A.P.
Public Relations, Govt. A.P.
123094

గదిని వెచ్చబరచే సాధనం లేక పాఠశాల మూసివేత

విసింజా (ఇటలీ), జనవరి 7–గదిని వెచ్చబరచే పెట్రోల్ లభించేవరకు స్కూల్‌కు రావలదని ఉత్తర ఇటలీలోని విసింజా పట్టణంలోని ఒక పాఠశాల ప్రిన్సిపాల్ ఏడు వందలమంది విద్యార్థులకు సెలవు ప్రకటించాడు.

ఎయిర్‌లైన్స్ సిబ్బంది సమ్మె నోటీసు ఉపసంహరణ

పెట్రోల్ ధరల పెరుగుదలవల్ల వర్తమాన దేశాలకు తీవ్రాఘాతం

1980 నాటికి ఇండియాకు దిగుమతి బిల్లు 2812 కోట్లు కావచ్చునని అంచనా

న్యూఢిల్లీ, జనవరి 7— పెట్రోల్ దిగుమతుల బిల్లు పెరగడంవల్ల వర్తమాన దేశాల అభివృద్ధి వేగం తగ్గుతుంది 1975 నాటికి ఈ దేశాలలో పెట్టుబడులు బాగాతగ్గుతాయి

పెట్రోల్ వంటివి వల్ల ఎర్పడే ఆర్థిక విషపరిణామాల మూలంగా పారిశ్రామిక దేశాల అభివృద్ధి వేగం కూడా తగ్గుతుంది దీనివల్ల వీరదేశాలకు ఎగుమతులవల్ల వచ్చే ఆదాయం కూడా తగ్గుతుంది.

డిసెంబర్ మధ్య వరకు పెట్రోల్ ధరల పెరుగుదలదోరణి ప్రాతిపదికపై ప్రపంచం బ్యాంకుచేసిన ప్రాథమిక అంచనాలో ఈ అంశాలు తేలినవి.

పెట్రోలియం అధిక ధరలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో బహుమూలమైన మార్పులను తీసుకువస్తాయని బ్యాంకువర్గాల ద్వారా తెలుస్తున్నది. ఈ మార్పులు ఎంతవరకు వుంటాయి. వీరదేశాలపై వీటి ప్రభావం ఎలా వుంటుందన్న అంశం ఇంకా పరిశీలనలో వున్నది.

ఆర్థిక వ్యవస్థలో జరగగల బహుమూలమైన మార్పులగురించి. వర్తమాన దేశాలపై వాటి ప్రభావం గురించి పరిశోధక వ్యాసాలు తయారు చేయడానికి ఒక అధ్యయన బృందాన్ని నెలకొల్పారు.

ప్రస్తుత ధరల ప్రకారం 1980 నాటికి బ్యారెల్ క్రూడాయిల్ ధర ఎనిమిది డాలర్ల ప్రకారం వర్తమాన దేశాలకు పెట్రోల్ దిగుమతి వ్యయం 27వందల కోట్ల డాలర్లు వుంటుంది ఈ వ్యయం 1973 లో 520 కోట్ల డాలర్లు మాత్రమే. వ్యయం పెరుగుదలలో 170 కోట్ల డాలర్లు ధరల పెరుగుదలవల్ల ఎర్పడేవే.

ఇండియా, బంగ్లాదేశ్, పాకిస్తాన్‌వంటి ఎగుమతుల పెరుగుదలవేగం తక్కువగా వున్న దేశాలలో దిగుమతివ్యయం హెచ్చుగా వుంటుంది

ఇండియా పెట్రోల్ దిగుమతి బిల్లు 1973 లో 41.50 కోట్ల డాలర్లు (311 25 కోట్ల రూపాయలు వుండగా .1975 నాటికి 103 కోట్ల డాలర్లకు (772.50 కోట్ల రూపాలకు) 1980 నాటికి 365 కోట్ల డాలర్లకు (2812 50 కోట్ల రూపాయలకు) పెరుగుతుంది

రైల్వేట్రాఫిక్ పెరిగే సూచన

పెట్రోల్ సరఫరాలో సంభవించిన వచ్చే పంవత్సరం రైల్వే ట్రాఫిక్ పెరగవచ్చునని మంత్రి శ్రీ మిశ్రా నేడు మద్రాస్‌లో చెప్పారు

అందువల్ల వ్యాగన్లరవాణా. రైళ్ళ విని యోగం హెచ్చించాలని ఆయన అన్నారు.

రైల్వేల ఆర్థిక పరిస్థితి ఏమీ బాగాలేదని ఆయన అన్నారు.

మధ్యప్రదేశ్ మంత్రివర్గం విస్తరణ

కొత్తగా అయిదుగురు మంత్రుల చేరిక

భోపాల్, జనవరి 7 — మధ్యప్రదేశ్ మంత్రివర్గాన్ని నేడు విస్తరించారు. కొత్తగా ఒక స్టేట్ మంత్రిని, నలుగురు డిప్యూటీ మంత్రులను చేర్చుతున్నారు.

స్టేట్ మంత్రిగా శ్రీ అజీజ్‌ఖురేషి, డిప్యూటీ మంత్రులుగా శ్రీ దురాదాన్ మూర్మ్యలను, శ్రీ కోఠారాంఎపేర్ నేడు ప్రమాణస్వీకారం చేశారు.

మరి ఇద్దరు డిప్యూటీ మంత్రులు శ్రీ తాన్సుక్‌సింగ్, శ్రీ కె ఎల్. కొసారియా తరువాత ప్రమాణస్వీకారం చేస్తారనిమ్యాప్ మంత్రి శ్రీ పి. సి. సేఠి విలేకరులతో చెప్పారు వీరు భోపాల్‌కు సకాలంలో చేరలేకపోయారని ఆయన అన్నారు

నేడు కొత్తగా అయిదుగురు చేరడంతో మంత్రివర్గం సంఖ్య 25కు పెరిగింది.

ఢిల్లీ జూనియర్ డాక్టర్ల సమ్మె

కేంద్ర మంత్రివర్గం చర్చ

న్యూఢిల్లీ, జనవరి 7— ఢిల్లీలోని జూనియర్ డాక్టర్లు నిరవధికంగా చేస్తున్న సమ్మె పరిణామ కేంద్ర మంత్రివర్గం నేడు చర్చించింది. అంతకుముందు ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కరణ్‌సింగ్ జాతీ పరిస్థితిని గురించి సమీక్షించారు.

కరణ్‌సింగ్ కమిటీ నివేదిక పై ప్రభుత్వ నిర్ణయం జనవరి 15 వ తేదీ నాటికి వచ్చేటట్టు చూస్తామని జాతీ చెప్పిన నాటికి డాక్టర్లు సమ్మెలో చూపలేదని డాక్టర్ కరణ్‌సింగ్ తెలియజేశారు

ఈ దశలో ప్రభుత్వం చేయగలిగినది ఇంతకంటే లేదన్న అభిప్రాయం వ్యక్తం అయింది.

పౌర విమానయానశాఖ మంత్రి శ్రీ రాజ్ బహదూర్ కూడా సమ్మె జరుగుతున్న ఇండియన్ ఎయిర్‌లైన్స్ వర్కర్లమధ్య చెప్పుకోగల మెరుగుదల వుందని తెలియజేశారు. ఈ వారంతంలోపల అన్ని మామూలు పరిస్థితులు పునరుద్ధరించగలమన్న అభిప్రాయాన్ని ఆయన సమావేశంలో తెలియజేశారు.

జపాన్ ఎన్ విలువ తగ్గుదల

టోక్యో, జనవరి 7— ఎన్ విలువ తగ్గకుండా చర్యలు గైకొనే కార్యక్రమాన్ని జపాన్ ప్రభుత్వం విరమించుకున్నది.

ఎన్ విలువ బాగా తగ్గిపోయింది. "ఎన్" స్థాయి అమెరికా డాలరికు 290.20 ఎన్‌లకు పడిపోయింది

డాలర్ విలువ ఇంతగా పెరగడమంటే, ఎన్ విలువను వాస్తవంగా 6.42 శాతం తగ్గించడమే.

లాకౌట్ ఎత్తివేయవలసిందని యాజమాన్యానికి విజ్ఞప్తి

న్యూఢిల్లీ జనవరి 7— కొత్త షిఫ్టు పద్ధతిని ప్రవేశపెట్టినందుకు నిరసనగా నవంబరు 10 వ తేదీన యాజమాన్యానికి ఇచ్చిన సమ్మె నోటీసును ఎయిర్ ఇండియా కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ నేడు ఉపసంహరించుకుంది. ఇండియన్ ఎయిర్‌లైన్స్ సిబ్బంది సంఘాలలో ఇది ప్రధాన సంఘం.

తమ నిర్ణయాన్ని ఆ సంఘం కార్పొరేషన్ చీఫ్ లేబర్ కమిషనర్‌కు, పౌర విమాన చైర్మన్‌కు లేఖద్వారా తెలియజేస్తూ, విమాన. కార్మిక మంత్రిత్వ శాఖలకు కూడా సంపించారు

మామూలు పరిస్థితి పునరుద్ధరణకు లాకౌట్‌ను ఎత్తివేయవలసిందని యాజమాన్యానికి విజ్ఞప్తిచేసింది.

యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. కె. మణాందార్ చైర్మన్‌కు ప్రాసిన లేఖలో థ్రీ హెచ్‌టుల్ దాటలుచేసిన రిట్ పిటిషన్ గురించి ప్రస్తావించి షిఫ్టు పద్ధతి సవరణ న్యాయబద్ధమైనదే. కాబట్టి హైకోర్టు నిర్ణయంతవలసివున్నందున, సమ్మె నోటీసును మేము ఉపసంహరించుకుంటున్నామని ఆ లేఖలో తెలియజేశారు మామూలు పరిస్థితి పునరుద్ధరణకు లాకౌట్ ఎత్తివేయాలని ఆయన కోరారు

లేఖ కాపీలను కేంద్ర కార్మిక మంత్రిత్వ

లోకం తీరు

"ధరలు తగ్గాయంటున్నారు. నిజంగానే తగ్గాయా?"

"ఇం 20 పైసలు కూలీ తగ్గింది. నేనే మోసుకొస్తా-"

ఎయిర్‌లైన్స్ వివాదం

యాజమాన్యం, ఇంజనీర్ల మధ్య చర్చలు

న్యూఢిల్లీ జనవరి 7— ఎయిర్ లైన్స్‌లో ప్రకటించిన లాకౌట్‌ను తొలగించే నిమిత్తం ఇంజనీర్ల సంఘం ప్రతినిధులు నిన్న తమ సంఘం సమర్పించిన రెండవ ముసాయిదా ఒడంబడికపై నేడు ఎయిర్‌లైన్స్ యాజమాన్యంతో చర్చలు జరిపారు

80 నిమిషాలపాటు జరిగిన ఈ చర్చలు రేపుకూడా కొనసాగుతాయి

అంతరాలకు తగినట్టుగా లేనందున యాజమాన్యం ఇంజనీర్లు మొదట అందజేసిన ముసాయిదా ఒప్పందాన్ని తిరస్కరించింది

అంశాలవారీగా ముసాయిదా ఒప్పందాన్ని ఈ సమావేశంలో చర్చించడం జరిగింది. ఇంజనీర్ల ప్రతినిధి ఒకరు తెలిపారు. చర్చల దోరణి గురించి తెలియచేయడానికి ఆయన తిరస్కరించారు.

మద్రాసువద్ద వైమానికదళ విమానానికి ప్రమాదం

ప్రయాణీకు లందరు సురక్షితమని వార్త

మద్రాసు జనవరి 7— భారత విమాన దళానికి చెందిన రవాణా విమానం ఒకటి నేడు ఇక్కడి మీనంబాకం విమానాశ్రయంలో కూలిపోయింది అయితే, అందులో ప్రయాణంచేస్తున్న 25 మంది స్వల్పగాయాలతో బయటపడ్డారు

పోలిమెంట్ ఒర్యితమైన ఎ. ఎన్ –12 విమానం గాలిలోకి లేచే సమయంలో కూలిపోయి, రన్‌వే కుడివైపున నేలకు దీకొని రెండుగా చీరిపోయిందని, విమానం పూర్తిగా ధ్వంసమైందని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు

విమాన దళం అధికారులు ఈ సంగతు నమ్మ ధృవీకరించారు

క్షతగాత్రులు అందరినీ సమీపంలోని వైద్యశాలకు తీసుకువెళ్ళారు

అగ్నిమాపక దళాలు సంఘటన జరిగిన ప్రాంతానికి హుటాహుటిన తరలివెళ్ళాయి. విమానదళం సీనియర్ అధికారులు విమాన స్థలానికి వెళ్లారు విమానాశ్రయంలో విమానాల రాకపోకలకు అంతరాయం కలుగలేదు.

పసివాని ప్రాణాలు తీసిన నిర్లక్ష్య వైఖరి

హైదరాబాదు, జనవరి 7— రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి శ్రీ కె. రామచంద్రులు నేడు ఇక్కడ జరిగిన ఒక వైద్యుల సమావేశంలో ప్రసంగిస్తూ తన దృష్టికి వచ్చిన ఒక విషాద గాథను వివరిస్తూ అది రాష్ట్రప్రజలకు మధ్య వున్న ఒక పసివిడ్డ తండ్రి చెప్పుకున్న బాధాకరమైన గోడు అని అన్నారు.

పిల్లవాని తండ్రి తన బిడ్డకు వైద్యసహాయం చేసే విషయంలో ఇక్కడి ఒక అనుభవజ్ఞ ఉద్యోగులు నిర్లక్ష్యం వైఖరి అవలంబించారని నిర్యాణం చేసినా ఆ అనుభవజ్ఞుడు పిల్లవానికి తక్షణం వైద్యసహాయం అందేటట్టు చూడాలని కోరారన్నారు. ఆ విధంగా జరుగకపోతే పిల్లవాడు తనకు దక్కాడేమోనన్న భయాన్ని వ్యక్తంచేసినట్టు మంత్రి పేర్కొన్నారు.

తాను నిన్న ఒక సమావేశంలో వుండగా ఆ పిల్లవాని తండ్రి వచ్చి తనకు విషయం చెప్పాడని మంత్రి శ్రీ రామచంద్రులు తెలియచేస్తూ వెంటనే ఆ పిల్లవాని తండ్రితోపాటు తాను కూడ అనుభవజ్ఞుడి వద్దనున్న వార్డు అత్యవసర పరిస్థితి పిల్లవాని పరిస్థితి చెయ్యిదాటి పోయిందని అన్నారు. ఆ తండ్రి తియ్యనట్లుగా ఆక్కడ జరిగిందని పిల్లవాడు ఆయనకు దక్కలేదని మంత్రి చెప్పారు.

దేశంలో ఆహార పరిస్థితి ఇప్పటికీ అసంతృప్తికరం

ఖరీఫ్ పంట పుష్కలంగా వున్నప్పటికి పెక్కు ప్రాంతాలలో ధరలు తగ్గని స్థితి

న్యూఢిల్లీ జనవరి 7— ప్రస్తుత పరిస్థితి ఆహారధాన్యాలు పుష్కలంగా వుంటుందని ఒకవైపు వార్తలు వస్తున్నప్పటికి దేశంలో పెక్కు ప్రాంతాలలో ఆహార పరిస్థితి ఇక ముందు కూడా అసంతృప్తికరంగానే వుంటుంది

యు ఎన్ ఐ అందిస్తున్న అఖిలభారత వర్షాలో పెక్కు రాష్ట్రాలలో ధాన్యం పేకరణ కార్యక్రమం తగిన ఉద్యమాన్ని అందుకోలేకపోయిందని. వైద్యా మార్కెట్ లో ధరలు, చౌకదుకాణాలలో కంటె 20 నుంచి 40 శాతం హెచ్చుగా వున్నాయని తెలుస్తున్నది

పెక్కు రాష్ట్రాలలో గోధుమ దొంకడం కష్టంగా వున్నది. కేంద్రంనుంచి తమకు పూర్తి కోటా లభించడంలేదని కొన్ని రాష్ట్రాలు ఫిర్యాదుచేస్తున్నాయి

ఇప్పటికు పేకరించిన 18 లక్షల టన్నుల బియ్యంలో హెచ్చు భాగం, సాధారణంగా బియ్యం హెచ్చుగా ఎండి చే రాష్ట్రాలు కాని పంజాబ్, హరియానాలనుంచి వచ్చిందే

ధాన్యం పేకరణ లక్ష్యం 50 లక్షల టన్నులుగా నిర్ణయించారు. కేంద్ర ధాన్యం దాలవరకు ఇప్పుడు మిల్లులలో బియ్యంగా మార్చే కార్యక్రమంలో వున్నదని చేసే బియ్యం పేకరణ కార్యక్రమం ఎప్రిల్, మే నెలలలో దాగాజరగవచ్చునని ప్రభుత్వవర్గాల ద్వారా తెలుస్తున్నది

ఇండియా ధాన్యాగారంగా చెప్పబడుతున్న పంజాబ్, బియ్యం పేకరణ విషయంలో అన్ని రాష్ట్రాలకంటె అగ్రస్థానంలో వున్నది ఈ రాష్ట్రంలో మొత్తం లక్ష్యం 9.5 లక్షల టన్నులు కాగా ఇప్పటివరకు 8 25 లక్షల టన్నుల బియ్యం పేకరించారు

హరియానా 3 5 లక్షల టన్నుల బియ్యం పేకరణ లక్ష్యంకాగా. ఇంతవరకు జరిగిన పేకరణ 2 55 లక్షల టన్నులు.

ధాన్యం ధరలు, పంజాబ్‌లోకంటె హరియానా మార్కెట్లలో కొంచెం హెచ్చుగా వున్నాయి.

రెండు రాష్ట్రాలలోను అహారధాన్యాలు సులభంగానే లభిస్తున్నాయి వైద్యామార్కెట్ ధరలు మాత్రం చౌకదుకాణాలలో కంటె 10 నుంచి 15 శాతం హెచ్చుగా వున్నది.

ఆంధ్రప్రదేశ్ పరిస్థితి

ఆంధ్రప్రదేశ్‌లో ఖరీఫ్ పంట 80 లక్షల టన్నులు వుంటుందనిఅంచనా. ఇది 1964. 65 సంవత్సరంలో కంటె నాలుగు లక్షల టన్నులు ఎక్కువ. రాష్ట్రంలో ధాన్యం పేకరణ లక్ష్యం ఎదిలక్షల టన్నులు. అయితే ఇప్పటికి పేకరించిన ధాన్యం 1 61 లక్షల టన్నులు మాత్రమే. చౌకదుకాణాలలో బియ్యం, గోధుమ అందుబాటు అసంతృప్తికరంగా వున్నది

లక్షా 45 వేల రూపాయల ఆహారధాన్యాలు స్వాధీనం

బెల్లాం, జనవరి 7— లక్షా 45 వేల రూపాయలు విలువచేసే ఆహార ధాన్యాలను

(మిగతా 2వ పేజీలో)

కుట్రదారులలో నిక్సన్‌ను చేర్చడానికి ప్రయత్నం?

వాషింగ్టన్, జనవరి 7 — వాటర్ గేట్ వ్యవహారంలో కుట్రచేసిన వారిలో ఒకరిగా నిక్సన్‌ను కూడా చేర్చడానికి ప్రయత్నించినందువల్లనే స్పెషల్ వాటర్‌గేట్ ప్రాసిక్యూటర్ ఆర్చిబాల్డ్‌కాక్స్‌ను ఉద్యోగం నుంచి తొలగించడం జరిగిందన్న వార్తను వైట్ హౌస్ కాక్స్ కూడా ఖండించారు

ఈ వారం న్యూయార్క్ టైమ్స్ పత్రిక నిన్న ప్రచురించింది

కాక్స్‌ను తన కారణంపై తొలగించినన్న వార్త అసత్యమైనదని వైట్ హౌస్ డిప్యూటీ పత్రికా కార్యదర్శి వారెన్ వివరించారు

బరేలీలో కర్ఫ్యూ

లక్నో, జనవరి 7— బరేలీ పట్టణంలో గృహదహనాలు దోపిడీలు ప్రారంభమైన తదుపరి జిల్లా అధికారులు నేటి సాయంత్రం నాలుగు గంటల నుంచి రేపు ఉదయం ఎనిమిది గంటల వరకు కర్ఫ్యూ విధించినట్టు హోం శాఖ ప్రతినిధి నేడు ప్రకటించారు

దొంగతనానికి దిగిన నేరస్థులందరిని చెదురగొట్టడానికి పోలీసులు ముందు లాఠీ ఛార్జి చేశారు అటు తరువాత కాల్పులు ప్రయోగం చేశారు

ముఖ్యమంత్రి శ్రీ బహుగుణ స్వాతంత్ర్య యోధులకు కాష్ఠమత్రులు బహుకరిస్తున్న పనికు ఎదిరించుకులు వచ్చి రోహిల్‌ఖండ్ యూనివర్శిటీ సెనెట్ సభ్యులనిఖిలను ఆందోళన చేశారు.

పాకిస్తాన్ సరిహద్దులకు ఆయుధాల చేరవేత

—టిక్కాఖాన్ ఆరోపణ

న్యూఢిల్లీ, జనవరి 7— పాకిస్తాన్‌పై వినియోగించేందుకు పాకిస్తాన్ సరిహద్దులలో అధునిక ఆయుధాలను దింపడం జరుగుతున్నదని పాకిస్తాన్ సేనాపతి టిక్కాఖాన్ ఆందోళన వ్యక్తం చేశారు.

చైనీస్ సైనిక సహాయ బృందానికి గౌరవార్థం రాత్రి రావల్పిండిలో ఇచ్చిన విందు సందర్భంగా మాట్లాడుతూ ఖాన్ పై విధంగా అన్నారు.

ఇంతమాత్రాన ఈసవాలును ఎదుర్కొనడానికి పాకిస్తాన్ సైన్యం వెనుకాడబోదని అన్నారు. పాకిస్తాన్ తన స్నేహహస్తాన్ని ఇరుగు పొరుగుకు చాచుతున్నప్పటికీ ఈ పని జరిగితే. ఆ పనులను పాకిస్తాన్ సైన్యం ఎదుర్కొనగలదని అన్నారు.

ఆశాభంగం కలిగించిన తోకచుక్క

హ్యూస్టన్, జనవరి 7— ఈ శతాబ్దంలో కల్లా ప్రకాశవంతమైన తోకచుక్కగా వుంటుందని ఒకప్పుడు శాస్త్రవేత్తలు తోస్యం చెప్పిన కొహూటెక్ స్కైలాబ్–3 యాత్రికులు కూడా చూడలేనంత కాంతిహీనంగా తయారయినదని.

ధూళి, వాయువు, పొరవలె కప్పివేయడంవల్ల తోకచుక్క సరిగా కనిపించడం లేదేమోనని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

సూర్యునికి దగ్గరగావెళ్ళి, తిరిగి దూరమైపోతున్న "కొహూటెక్" సూర్యగోళం ఉష్ణోగ్రత పలితంగా మరింత కాంతివంతంగా కనిపిస్తుందని శాస్త్రజ్ఞులు భావిస్తూ వచ్చారు. అయితే ఇప్పుడు మామూలు నక్షత్రంవలె అయినా కనిపించక పోతున్న "తోకచుక్క" అందరికీ ఆశాభంగం కలిగిస్తున్నది.

అసోసియేషన్ అభివృద్ధి

అఖిల భారత సంఘం అధ్యక్షుడు శ్రీఎం. ఆర్. కులకర్ణి ప్రసంగిస్తూ, 20 సంవత్సరాల క్రితం శ్రీమతి కె. వి. నిందాకర్ ఈ అసోసియేషన్‌ను ఏర్పాటుచేశారని. అటు తరువాత తొలి స్కూలు ఏర్పడినదని. ఏమైనా మరి ఆరు వారాలలు నెలకొనినదని అన్నారు.

వైద్యశాఖ డైరెక్టర్ డాక్టర్ రమేష్ పాయ్ మాట్లాడుతూ, వికలాంగుల చికిత్సలో వృత్తి విద్య గురించి విధానాలిగల ప్రాముఖ్యత అసామాన్యమైనదని. ఎవరైనా అస్వస్థత పాలైనప్పుడు మనసు వ్యాకులమై నిరాశచెందడం జరుగుతుందని అన్నారు.

నీలోఫర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి. ఆర్. రెడ్డి ఆహ్వాన సంఘం అధ్యక్షుడుగా స్వాగతం చెప్పారు.

వికలాంగులకు ప్రత్యేకంగా ఉద్యోగాల కేటాయింపు

—మంత్రి శ్రీ రాజమల్లు సూచన

హైదరాబాద్, జనవరి 7—సామర్థ్యం, ఉత్పత్తికి విఘాతంలేని విధంగా, తగిన శిక్షణ పొందిన వికలాంగులకు నిర్దిష్ట సంఖ్యలో ఉద్యోగాలు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య మంత్రి శ్రీ కె రామచంద్రులు నేడు సూచించారు.

అఖిలభారత వృత్తి ప్రమాదాలకు సంబంధించిన చికిత్సకుల సంఘం సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ. ఫ్యాక్టరీలు, దుకాణాలు, ప్రభుత్వ కార్యాలయాలు మున్నగునవి ఈ విషయమై నిర్మాణాత్మకమైన పాత్ర నిర్వహించవచ్చునని చెప్పారు.

దేశ జనాభాలో మూడు శాతం శారీరకంగానూ, మానసికంగానూ, దుర్బలులని ఆయన చెబుతూ వీరి పట్ల తగు శ్రద్ధ చూపించవలసిన బాధ్యత సమాజంపై వున్నదని ఆయన స్పష్టం చేశారు. పరిమైన ప్రణాళిక శిక్షణల ద్వారా వారికి ఏదో ఒక వృత్తి కల్పించి, దేశానికి వారు ఉపయోగపడేట్టు చేయవలసిన కర్తవ్యం తెరపిస్టుల దని మంత్రి చెప్పారు.

సమస్య పరిమాణానికి తగినంతగా నిపుణ్యాలు చికిత్సకులకు లేవని ఆయన ఈసందర్భంగా అంటూ, తగినన్ని నిధులు కేంద్ర రాష్ట్ర బడ్జెట్‌లలో కేటాయించని కారణంగా ఈ సమస్యపట్ల తగినంత శ్రద్ధచూపడం జరగలేదని మంత్రి అన్నారు

ఏదోవిధంగా ఇందుకు నిధులు ఎలిగించ చేయవలసి వున్నదని. అవసరమైతే రక్షణ ప్రాధాన్యంగల రంగాలలో కొంతకోత విధించాలని శ్రీ రాజమల్లు సూచించారు.

వికలాంగులకు ఇళోధికంగా వునరావాస కేంద్రాలు ఎర్పాటు చేసి వారు నిరాశ, ఉత్సాహాలకు లోనుకాకుండా చూడాలని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ డైరెక్టరు డాక్టర్ కె. రమేష్‌పాయ్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

తణుకులో మేజిస్ట్రేటు హత్య

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తణుకు, జనవరి 7—తణుకు మేజిస్ట్రేట్ శ్రీ ఆర్. మార్కండేయులు నేటి ఉదయం కోర్టుకు వెడుతుండగా ఒక్కగేటువద్ద ఎవరో వ్యక్తి కత్తితో పొడిచి పారిపోయాడు.

మేజిస్ట్రేటును అసుపత్రిలో చేర్చగా మరణించారు.

ఈ సందర్భంగా వీరన్న అనే అతడిని పోలీసులు అరెస్టు చేశారు.

మేజిస్ట్రేటు మృతికి సంతాపసూచకంగా కోర్టు, దుకాణాలు మూసివేశారు

హైదరాబాద్ ఆంధ్రజ్యోతి ప్రతినిధి ఈ హత్యకు సంబంధించిన వివరాలను ఈ కింది విధంగా తెలుపుతున్నారు:

తణుకులో హత్య కావించబడిన శ్రీ మార్కండేయులు అక్కడ రెండవ అదనపు మేజిస్ట్రేట్‌గా పనిచేస్తున్నారు. ఆయన నేడు కోర్టుకు వెడుతుండగా త్రోవలో ఆయన ఈ దుర్ఘటనకు లోనైనట్లు నేడు ఇక్కడికి అధికారికంగా అందిన వార్తవల్ల తెలుస్తున్నది.

మేజిస్ట్రేటు శ్రీ మార్కండేయులును

(మిగతా 2 వ పేజీలో)

రాడార్లు తయారు చేసే ఫ్యాక్టరీకి నేడే ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, జనవరి 7—దారిలో ప్రమాదరహితంగా కావలసిన కీలకమైనమందు హెచ్చరిక రాడార్ ఉత్పత్తి రేపు ప్రారంభమవుతుంది

ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్ వద్ద లరత ఎలెక్ట్రానిక్స్ వంస్థ రెండవ యూనిట్‌ను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి రేపు ప్రారంభిస్తారు

11 కోట్ల రూపాయలు వ్యయమైన ఈ ఫ్యాక్టరీని దేశీయ పనరులతో భారతీయ ఇంజనీర్లు రూపొందించి నిర్మించారు.

మొదటి సంవత్సరం ఈ ఫ్యాక్టరీ తొమ్మిదికోట్ల రూపాయల విలువగల విమాన రక్షక రాడార్లు తయారుచేస్తుంది.

సక్సలైట్ ఖైదీలతో శ్రీ నాగిరెడ్డి చర్చలు

విశాఖపట్నం, జనవరి 7—నక్సలైట్ల డిటెన్స్ కమిటీ అధ్యక్షుడు శ్రీ టి. నాగిరెడ్డి ఇక్కడ సెంట్రల్ జైలులో నిన్న నక్సలైట్ నాయకుడు శ్రీ కానూసన్యాల్, ఇతర నాయకులను కలుసుకుని, కోర్టు విచారణలోవున్న వివిధ నక్సలైట్ కేసులకు సంబంధించిన విషయాలను గురించి చర్చించారు.

విజయవాడ–మద్రాస్ రైలు మార్గం విద్యుదీకరణ

1976-77 నాటికి పూర్తి: మంత్రి వెల్లడి

మద్రాసు, జనవరి 7—వాల్తేరు–కిరండల్, మద్రాసు–విజయవాడ, మద్రాస్–త్రివల్లూరు రైలుమార్గాల విద్యుదీకరణ కార్యక్రమం 1976–77 నాటికి పూర్తిచేయాలని సంకల్పించినట్టు రైల్వేమంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా చెప్పారు.

రైల్వే వినియోగదారుల సంఘాల సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ, మద్రాస్–విజయవాడ రైలుమార్గం విద్యుదీకరణ పథకాన్ని ఇప్పటికే చేపట్టారని. ఈ పథకాన్ని విజయవాడ నుంచి బెల్లంపల్లి వరకు, మద్రాస్ నుంచి ఆర్కోణం వరకు పొడిగిస్తారని ఆయన చెప్పారు.

బెంగుళూరు–మైసూరు మార్గాన్ని బ్రాడ్ గేజిగా మార్చే ఆలోచన కూడా వున్నట్టు ఆయన వెల్లడించారు

పెక్కు ఇతర పథకాలకు సంబంధించి సరేళ్ళ కార్యక్రమాలను చేపట్టినట్టు కూడా ఆయన వెల్లడించారు.

లోకో సిబ్బంది తిరిగి సమ్మె తలపెడితే.....

ప్రజలే ప్రతిఘటించాలని రైల్వేమంత్రి విజ్ఞప్తి

మద్రాసు జనవరి 7—లోకో సిబ్బంది మళ్ళీ సమ్మెచేస్తామని బెదరించడం జాతి ప్రయోజనాలకు వ్యతిరేకమైన చర్య అని అభివర్ణిస్తూ, ప్రజలు ఇందుకు తమ అసమ్మతిని ముక్తకంఠంతో తెలియజేయాలని రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్ మిశ్రా విజ్ఞప్తి చేశారు.

ఇక్కడి సౌత్ రైల్వే ఉద్యోగుల సంఘం సంప్రతింపుల సంఘం సమావేశంలో శ్రీ మిశ్రా మాట్లాడుతూ లోకో సిబ్బంది తిరిగి సమ్మె చేస్తామనడం తమకు దాన కలిగించిందని పేర్కొన్నారు

వారు ఇలాంటి చర్యకు పాల్పడడానికి కారణాలు ఏమిటో తమకు అవగతం కావడం లేదనీ. దేశాన్ని ఛిన్నాభిన్నం చేసే ఇలాంటి జాతీయ వ్యతిరేక చర్యలకు అవమ్యతగా ప్రజలు ఆందోళన పెరిగివచ్చవలసి వున్నదని మాత్రమే తాను చెప్పగలనని శ్రీ మిశ్రా అన్నారు

ఆగస్టు సమ్మె సందర్భంగా సిబ్బందికి ఇచ్చిన హామీలు అన్నీ అమలుజరుపుతున్నారు. అరెస్టయినవారందరిని విడుదల చేసేందుకు ఉద్యోగాలలోకి తీసుకునేందుకు ప్రత్యేకశ్రద్ధ చూపబడుతున్నదని ఆయన వెల్లడించారు.

ఎదిరించటం ఎదికి సంబంధించి ఈ పథకం అమలు జరిపేందుకు అయిన సంవత్సరాలు పడుతుందని తనకు పలహా ఇవ్వబడినప్పటికీ దానికి మూడు సంవత్సరాలకు తగ్గించి. ఆ విషయాన్నే పార్లమెంటులో ప్రకటి దానని శ్రీ మిశ్రా వివరించారు.

ఉద్యోగుల నాయకుల సమావేశం

కేటగిరివారీ సంఘాల సమస్యలు పరిష్కరించే విమిత్తం జనవరి 22వ తేదీన కేంద్ర ట్రేడ్ యూనియన్ సంస్థల నాయకులు, రైల్వే ఉద్యోగుల సమాఖ్యల నాయకుల సమావేశం ఏర్పాటు చేస్తున్నట్టు శ్రీ మిశ్రా వెల్లడించారు

ఉద్యోగులందరి ఇబ్బందులను పరిశీలించడం జరుగుతుందని, అయితే ఉద్యోగుల సంఘాలు హెచ్చుగా వుండడం, రైల్వేల నిర్వహణలో తీవ్రమైన చిక్కులు కల్పిస్తుందని అయన అన్నారు

సింహళంలో భూములులేని రైతులకు సమిపుల సమస్యలకు సమీప రాజకీయ నాయకులు బాధ్యులని సింహళ ఎండీయులు ఒకరు నిందించారు.

1974 జనవరి 8 మంగళవారం	1974 జనవరి 9 బుధవారం
శ్రీప్రమాదీచ నామ సంవత్సర పుష్య శుద్ధ పూర్ణిమ: సా॥ 6-50 అరుద్ర: ఉ॥ 11-45 వర్జ్యం: రా॥ 10-54 నుంచి 12-28 వరకు	శ్రీప్రమాదీచ నామ సంవత్సర పుష్య బ॥ పాడ్యమి సా॥ 4-29 పునర్వసు: ఉ॥ 10-04 వర్జ్యం: పా॥ 5-31 నుంచి 7-01 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

వినియోగదారుల రక్షణ

ప్రజలను, ముఖ్యంగా మధ్యతరగతి, క్రింది తరగతి ప్రజలను ఈనాడు వేధిస్తున్న ఏకైక సమస్య నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల. ధరలు నెల నెలకు పెరుగుతున్నాయి, వారం వారానికి, రోజు రోజుకు కూడా పెరుగుతున్నాయి.

ఈ సమస్యపట్ల ప్రభుత్వం దాదాపుగా నిస్సహాయతను వెల్లడిస్తుండగా, ప్రతిపక్షాలు బంద్‌లు, ఇతర విధాలుగా ఆందోళనలు నిర్వహిస్తున్నాయి. ధరల పెరుగుదలపట్ల నిరసన తెలియజేయడం ప్రతిపక్షాల బాధ్యతలలో ఒకటైనమాట నిజమే. కాని, దురదృష్టవశాత్తు ఘాటి ఆందోళన తరచుగా దౌర్జన్య సంఘటనలకు దారితీస్తున్నది. సంఘ విద్రోహశక్తులకు అవకాశ మిస్తున్నది.

ఇటీవల మహారాష్ట్రి బంద్ సందర్భంగా దౌర్జన్యచర్యలు జరగడం, ఆరుగురు నిహతులు కావడం ఇట్టి దురదృష్టకర పరిణామాలకు ఒక ఉదాహరణ కాగా, మొన్న అహమ్మదాబాదులో ధరల పెరుగుదలకు నిరసనగా జన సంఘ నిర్వహించిన ఆందోళన పెద్దఎత్తున దౌర్జన్య చర్యలకు దారితీసింది. బస్సులపై రాళ్లు రువ్వడం, తగులబెట్టడం, పాల సరఫరా కేంద్రాలను దగ్ధం చేయడం, దుకాణాలను లూటీ చేయడంవంటి పెక్కు అవాంఛనీయ సంఘటనలు జరిగాయి.

ఆందోళన ఉద్దేశం మంచిదే కాని, ఇట్టి చర్యలు అందుకు ఏ విధంగా ఉపయోగపడతాయి? బస్సులను, ఆఖరికి పాల కేంద్రాలను దహనం చేయడం ధరలు తగ్గడానికి ఏవిధంగా తోడ్పడుతుంది? అవి ప్రభుత్వపు, లేదా ప్రభుత్వ సభ్యుల సొంత ఆస్తులు కావు. ప్రజల ఆస్తులే. వాటిని దగ్ధం చేసినందువల్ల నష్టం ప్రభుత్వానికి కాదు. ప్రజలకే.

అహమ్మదాబాదు సంఘటనలు ఎంత విచారం కలిగిస్తున్నవో, మద్రాసులో జరిగిన ఒక పర్యవసాన అంతగా ఉత్సాహాన్ని, ఆశాభావాన్ని కలిగిస్తున్నది. ప్రజలను ఈనాడు వేధిస్తున్న పెద్ద సమస్య ఆధీక ధరలైనా, మరి కొన్ని సమస్యలు కూడా వున్నాయి. ఆహార పదార్థాలలో, ఔషధాలలో కల్తీ జరుగుతున్నది. నిత్యావసర వస్తువులను దాచివేసి బ్లాక్ మార్కెట్‌తో విక్రయించడం జరుగుతున్నది. లేదా, కొలతలలో, తూకాలలో మోసం చేయడం జరుగుతున్నది. ఇట్టి వాటిని బయటపెట్టడంలో "కన్సూమర్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా" అనే స్వచ్ఛంద సేవాసంస్థ ప్రశంసనీయమైన కృషి చేస్తున్నది

మొన్న ఈ సంస్థ త్యాగరాయనగర్ శాఖ వలంటీర్లు కొందరు ఒక చౌకధరల దుకాణం వద్ద నిలబడి, "క్యూ"లోని ప్రజలు దుకాణం నుంచి తీసుకుపోతున్న సరకులను తిరిగి తూకం వేసే కార్యక్రమాన్ని చేపట్టారట. తూకంలో మోసం జరిగిన కేసులను పద్దెనిమిదింటిని వారు పట్టుకున్నారట. వీటిని గురించి దుకాణదారులను ప్రశ్నించగా, ఇవి మామూలుగా జరిగేవేనని వారు సమాధాన మిచ్చారట. అయితే, చివరికి, తూకంలో తగ్గిన సరకును తిరిగి భర్తీ చేశారట. ఇందులో గమనించవలసిన విశేషం ఈ మొత్తం సంఘటన శాంతియుతంగా జరిగిపోవడం.

టోకు, చిల్లర వ్యాపారాలలో జరిగే అక్రమాలను, మోసాలను అరికట్టడానికి ఎన్నో శాసనాలున్నాయి. కాని, కేవలం కాగితాలపై శాసనాలు మాత్రమే కర్తీని, బ్లాక్ మార్కెటింగ్‌ను, అక్రమ లాభార్జనను నిరోధించలేవు. ప్రజలనుంచి ప్రతిఘటన— అయితే శాంతియుతమైన ప్రతిఘటన—కూడా ఇందుకు తోడు కావాలి. "కన్సూమర్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా" శాఖలు, లేదా, దాన్ని పోలిన స్వచ్ఛంద సేవా సంస్థలు ఊరూరా నెలకొని పనిచేయాలి. ప్రతి జనానికి ప్రభుత్వంపైపే దృష్టి సారించే మనస్తత్వం పోవాలి.

సరిహద్దు వివాదంపై శ్రీ అర్స్ వైఖరి

కర్ణాటక ఎం. పి.ల సమావేశం ఆమోదం

బెంగ., జనవరి 6— మహారాష్ట్రతో సరిహద్దు వివాదంపై ముఖ్యమంత్రి దేవరాజ్ అర్స్ అనుసరిస్తున్న వైఖరిని కర్ణాటక ఎం పి లు నేడిక్కడ సమావేశమై ఆమోదించినట్టు తెలుస్తున్నది.

మహాజన్ కమిషన్ నివేదికలు అమలుకు మహారాష్ట్రి ఇష్టపడకపోతే యథాస్థితి కొనసాగాలని శ్రీ దేవరాజ్ అర్స్ సూచించారు.

మహారాష్ట్రి, కర్ణాటకలలో ఇటీవల జరిగిన ఆందోళనల దృష్ట్యా ఈ వివాదాన్ని పరిష్కరించడానికి శ్రీ ఎస్. బి. పాటిల్ ఎం. పి.ల సమావేశాన్ని ఏర్పాటుచేశారు.

గ్రంథాలయ ఉద్యోగుల జీతాల చెల్లింపుకు 10 లక్షలు

వారం రోజులలో మంజూరుకు మంత్రి శ్రీ దేవానందరావు హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, జనవరి 6— గ్రంథాలయ నిర్బంధిని తక్షణం ప్రభుత్వ ఉద్యోగులుగా పరిణామింపజేయడం జరుగుతుందని, వారం రోజులలోపే వారికి చెల్లించవలసిన జీతాలకు గాను 10 లక్షల రూపాయలు విడుదల చేయడం జరుగుతుందని మంత్రి శ్రీ పి.హెచ్. దేవానందరావు నేటి సాయంత్రం ఇక్కడ వెల్లడించారు

గ్రంథాలయ నిర్బంధిని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చిన వెంటనే లైబ్రరి సెస్సుల రూపంలో వచ్చే ధనంలో ప్రతి గ్రంథాలయానికి స్వంత భవనం నిర్మించవచ్చునని, అనేక కొత్త గ్రంథాలయ శాఖలు ఏర్పడ గలవని, ఆ మేరకు గ్రామీణ గ్రంథాలయ ఉద్యమం చెప్పుకోతగిన అభివృద్ధి సాధించవచ్చని మంత్రి శ్రీ దేవానందరావు చెప్పారు

కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో మంత్రిగౌరవార్థం నిర్బంధి ఏర్పాటు చేసిన తేనీటి విందులో పాల్గొని మంత్రి శ్రీ దేవానందరావు పై విషయాలనుచెప్పారు.

నిర్బంధి ఎదుర్కొంటున్న పెక్కు సమస్యలను విజ్ఞాన ఎత్తంగా జిల్లా ఉద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీ మువ్వ బాబూరావు సమర్పించారు.

18న హైదరాబాద్‌లో పి. సి. సి. తొలి సమావేశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 7— ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తొలి సమావేశం ఈ నెల 18వ తేదీన జరుగుతుందని ప్రధాన కార్యదర్శి శ్రీ టి. హయగ్రీవాచారి నేడు ప్రకటించారు.

గాంధీ భవనంలో ఉదయం 11—15 గంటలకు జరిగే ఈ సమావేశానికి అధ్యక్షుడు శ్రీ నీలమాదనేని వెంకటనారాయణ అధ్యక్షతవహిస్తారు.

బ్రిటిష్ రాణి గృహానికికూడా సైన్యం కాపలా

లండన్, జనవరి 7— రాణి ఎలిజబెత్ నివాసగృహం విండ్సర్ కేండిల్‌కు కూడా సైనిక కాపలా ఏర్పాటుచేశారు. పెరిగిన దాడులు జరుగుతుందనే అనుమానంతో లండన్ లోని హీత్రో అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద కొంతకాలంగా సైన్యాన్ని అప్రమత్తముగా వుంచడం జరుగుతున్నది.

విమానాశ్రయంవద్ద మెషీన్‌గన్స్, తేలికరకం టాంకులతో సైన్యం నేడు కవాతు జరిపింది. ఈ అప్రమత్తత కొంతకాలం కొనసాగే అవకాశం వున్నది.

డి.సి.సి.ల స్థాయిలో బలహీన వర్గాలకు ప్రాతినిధ్యం

80 శాతం వుండాలని రాష్ట్ర స్థాయి సమావేశం విజ్ఞాపన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 7— మూడవసారి ఏర్పాటుచేసిన కాంగ్రెస్ కమిటీలో బలహీనవర్గాలకు తగినప్రాతినిధ్యం కల్పించడం లేదని ఆందోళన వ్యక్తంచేస్తూ ఆంధ్రప్రదేశ్ బలహీనవర్గాల కాంగ్రెస్ ఒక తీర్మానం ఆమోదించింది.

రాష్ట్రంలోని 21 జిల్లాలనుంచి సుమారు 200 మంది ప్రతినిధులు గత రెండు రోజులుగా సమావేశమై బలహీన, అల్పసంఖ్యాక వర్గాల సమస్యలపై చర్చ జరిపారు.

కాపన సత్యుడు శ్రీ ఎన్. వి. జగన్నాథం సభకు అధ్యక్షత వహించారు.

సభచేసిన తీర్మానాలను ప్రధాన కార్యదర్శి శ్రీ పి. పాండురంగారావు నేడు పత్రికలకు విడుదల చేశారు.

జిల్లాస్థాయి కాంగ్రెస్ కమిటీలలో 80 శాతం పదవులను బలహీన వర్గాలకే ఇవ్వాలనికూడా వారు తీర్మానించారు.

పార్టీలో క్రమశిక్షణ కాపాడడానికి నైతిక స్థైర్యం కల్పించడానికి సమైక్యతా వాదులుగా నిలచిన వారికి మంత్రిమండలిలో అధికంగా స్థానం కల్పించాలని కాంగ్రెస్ అధిష్ఠానవర్గాన్ని కోరుతూ సమావేశంలో తీర్మానించారు.

హరిజనుల పైన, ఇతర బలహీనవర్గాల మీద జరుగుతున్న అత్యాచారాలు జరగడం ఏ మాత్రం సహించరానిది. అందుకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించవలెనని కోరుతూ మరొక తీర్మానం చేశారు.

ఈజిప్టు మంత్రి మండలిలో మార్పులు?

కయిరో, జనవరి 7— ఆర్థికాభివృద్ధి దేశ పునర్నిర్మాణం కార్యక్రమాలను అమలులోనికి తెచ్చేందుకు కేంద్రీకరించి వని చేసేందుకు ఈజిప్టులో త్వరలోనే ఒక నూతన మంత్రివర్గం ఏర్పడనున్నట్టు అభిజ్ఞ వర్గాలద్వారా నేడు తెలిసింది.

ఈజిప్టు—ఇజ్రాయెలీ సేనల ఉపసంహరణ సమస్య గురించి పురుయుద్ధాల పైనిక ప్రతినిధుల సంధ్య జరిపేటలో తర్పలు సాగుతున్నాయి. ఈ చర్చలు నిర్దిష్టమయిన ప్రగతిని సాధించడం తరువాయి. ఈ మంత్రి మండిలి మార్పులు ప్రకటించవచ్చునట్టు ఈ వర్గాలు తెలిపాయి.

కొత్తమంత్రివర్గానికి అబ్దుల్ అలీజ్ హెగాజీ నాయకత్వం వహించగలరని తెలుస్తున్నది. హెగాజీ ప్రస్తుతం ఆర్థిక శాఖ ఉపమంత్రిగా వున్నారు.

ఆఫ్ఘనిస్తాన్‌పై ప్రతీకారానికి పాక్ హెచ్చరిక

న్యూఢిల్లీ, జనవరి 7— వాయవ్య సరిహద్దు రాష్ట్రంలో చేతిబాంబులు విసిరిన సంఘటనపై ప్రతీకారం తీర్చుకొనగలమని ఆఫ్ఘనిస్తాన్‌ను పాకిస్తాన్ హెచ్చరించింది

ఈ సంఘటనలకు ఆఫ్ఘనిస్తాన్‌దే బాధ్యత అని ఆరోపిస్తూ "ఒక కోతి చెట్టు ఎక్కితే మరొక కోతి అదేపని చేస్తుంది" అని వ్యాఖ్యానించారని విదేశీ ప్రకటించింది

దేశంలో ఆహార పరిస్థితి

(1వ పేజీ తరువాయి)

దావణగిరిలోని నాలుగు గిడ్డంగులు మంచి స్వాధీనం చేసుకున్నట్టు ఆహార శాఖ మంత్రి శ్రీ కె. హెచ్. పాటిల్ తెలియజేశారు.

ఆ తర్వాతిరోజు కూడా మరొక గిడ్డంగిని చుట్టుముట్టి దానిలోవున్న ధాన్యం, రాగులు, జొన్నలను స్వాధీనం చేసుకున్నారని, ఆ గిడ్డంగి యజమాని పరారీలో వున్నాడని ఆయన విలేకరులతో చెప్పారు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 7— మూడవసారి ఏర్పాటుచేసిన కాంగ్రెస్ కమిటీలో బలహీనవర్గాలకు తగినప్రాతినిధ్యం కల్పించడం లేదని ఆందోళన వ్యక్తంచేస్తూ ఆంధ్రప్రదేశ్ బలహీనవర్గాల కాంగ్రెస్ ఒక తీర్మానం ఆమోదించింది.

రాష్ట్రంలోని 21 జిల్లాలనుంచి సుమారు 200 మంది ప్రతినిధులు గత రెండు రోజులుగా సమావేశమై బలహీన, అల్పసంఖ్యాక వర్గాల సమస్యలపై చర్చ జరిపారు.

కాపన సత్యుడు శ్రీ ఎన్. వి. జగన్నాథం సభకు అధ్యక్షత వహించారు.

సభచేసిన తీర్మానాలను ప్రధాన కార్యదర్శి శ్రీ పి. పాండురంగారావు నేడు పత్రికలకు విడుదల చేశారు.

జిల్లాస్థాయి కాంగ్రెస్ కమిటీలలో 80 శాతం పదవులను బలహీన వర్గాలకే ఇవ్వాలనికూడా వారు తీర్మానించారు.

పార్టీలో క్రమశిక్షణ కాపాడడానికి నైతిక స్థైర్యం కల్పించడానికి సమైక్యతావాదులుగా నిలచిన వారికి మంత్రిమండలిలో అధికంగా స్థానం కల్పించాలని కాంగ్రెస్ అధిష్ఠానవర్గాన్ని కోరుతూ సమావేశంలో తీర్మానించారు.

హరిజనుల పైన, ఇతర బలహీనవర్గాల మీద జరుగుతున్న అత్యాచారాలు జరగడం ఏ మాత్రం సహించరానిది. అందుకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించవలెనని కోరుతూ మరొక తీర్మానం చేశారు.

పంట పుష్కలంగా వుంటుందని శ్రీ గిరి ఆశాభావం

మద్రాస్, జనవరి 7— దేశం చిక్కులను అధిగమించి, అవసరాలు పుష్కలంగా నెరవేరే నూతన శకం ప్రారంభం కాలదని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడిక్కడ పేర్కొన్నారు

ఈ సంవత్సరం పంట పుష్కలంగా వుంటాలదన్న ఆశాభావాన్ని ఆయన వెల్లడించారు

"ప్రకృతి దయ చూపింది. వనరులను సమర్థంగా వినియోగించి క్రమశిక్షణతో శ్రమించిన ఎత్తంలో మన ఎదిరితి మెరుగవుతుంది" అని ఆయన అన్నారు

సంక్రాంతి పండుగ సందర్భంగా ఏర్పాటుచేసిన విందుయాత్ర. వాణిజ్య ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేస్తూ ఆయన ఈ విషయాలు చెప్పారు.

దేశ భవిష్యత్తు, వ్యవసాయం, కుటీర పరిశ్రమలపై ఆధారపడి వుంటుందన్న విషయం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు గుర్తించడానికి తగిన సమయమిదేనని రాష్ట్రపతి చెప్పారు. భారీ పరిశ్రమలద్వారా కాక, వ్యవసాయం, కుటీర పరిశ్రమల ద్వారా మాత్రమే సామాన్యులకి సత్ఫలితాలు లభిస్తాయని ఆయన అన్నారు.

అల్పసంఖ్యాకవర్గాల విద్యావకాశాలు

సుప్రీంకోర్టులో రిట్‌పై విచారణ ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 7— రాజ్యాంగంలో అల్పసంఖ్యాకవర్గాల విద్యావకాశాలకు పంబందించిన పోటీలు ఎంతవరకు సమంజసమన్న అంశంపై సుప్రీంకోర్టులో నేడు వాదనలు ప్రారంభమైనాయి

ఈ న్యాయ పీఠంలో తొమ్మిది మంది న్యాయమూర్తులు వున్నారు ప్రధాన న్యాయమూర్తి, ఎ. ఎన్. రాయ్ న్యాయపీఠానికి అధ్యక్షతవహించారు.

రాజ్యాంగంలో 29, 30 మూలాల కింద అల్పసంఖ్యాక వర్గాలకు ఇచ్చిన హామీలను గుజరాత్ యూనివర్సిటీ నవరణ చట్టంలోని కొన్ని అంశాలు వ్యతిరేకంగా వున్నాయని పవాదుచేస్తూ వచ్చిన రిట్‌పై సుప్రీంకోర్టు విచారణ ప్రారంభించింది.

బొంబాయి, లక్నో, మిరట్‌లకు చెందిన విద్యా సంస్థలు రిట్ వేశాయి

గుజరాత్ యూనివర్సిటీ నవరణ చట్టంలోని రాజ్యాంగ విరుద్ధమైన అంశాలపై వాదిట్ వేశారు అల్పసంఖ్యాక వర్గాలు తమకు ఇష్టం వచ్చిన విద్యా సంస్థలలో చేరడానికి గల హక్కులకు ఈ చట్టంలోని అంశాలు భంగం కలిగిస్తున్నవని పిటిషనర్ న్యాయవాది శ్రీ నానావతి వాదించారు.

విద్యారంగంలో ఇండియాఅమెరికాల పరస్పర సహకారం

మేధావులసమావేశంప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 7— అమెరికా, ఇండియాలకు సంబంధించిన పరస్పర సహకారం గురించి రెండు దేశాల మేధావుల సమావేశం నేడిక్కడి ప్రారంభమైంది

ఈ సమావేశం నాలుగు రోజులపాటు జరుగుతుంది.

యు. జి. సి. ఇండియాలో అమెరికా విద్యా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఈ సమావేశం ఏర్పాటయింది.

సమావేశానికి కేంద్ర విద్యామంత్రి ప్రొఫెసర్ నురుల్ హసన్ అధ్యక్షత వహించారు.

సమాజవాది యువజన సభ నిర్ణయం

హైదరాబాద్, జనవరి 7— రాష్ట్ర విభజన కోర్కెకు మద్దతుగా శాసనసభ సమావేశం ప్రారంభమయ్యే జనవరి 18 న "నిరసనదినం" పాటించాలని సమాజవాది యువజనసభ పిలుపునిచ్చినట్టు సభ కార్యదర్శి శ్రీ పి. ముత్యాలరావు ప్రకటించారు.

అసెంబ్లీని రద్దుచేసి, మళ్లీ ఎన్నికలు జరిపాలని ఒక ప్రకటనలో ఆయన కోరారు.

డాక్టర్ ఎస్. సత్యనారాయణ

హుబ్లీ, జనవరి 7— విజయవాడకు చెందిన డాక్టరు ఎస్. సత్యనారాయణ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడుగా ఎన్నికయ్యారు.

డాక్టరు వెంకటప్రకాష్ అధ్యక్షుడుగా, పి.కె. దత్తా సీనియర్ ఉపాధ్యక్షుడుగా, డాక్టరు జ్ఞానప్రకాష్ మరొక ఉపాధ్యక్షుడుగా ఎన్నికయ్యారు.

త్రిపుర, బంగ్లాదేశ్ సరిహద్దు

మిజోల దాడులదృష్ట్యా సైన్యానికి అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచన

అగర్తలా, జనవరి 7— అస్సాం మిజోలు మంచి తరచు దాడులు జరగకుండా నివారించడానికి త్రిపుర ప్రభుత్వం, బంగ్లాదేశ్‌తో గల సరిహద్దును సైన్యానికి అప్పగించాలని యోచిస్తున్నదని అధికార వర్గాలవారు నేడిక్కడ చెప్పారు.

కొన్ని పైనిక దళాలు ఇప్పటికే సరిహద్దులో గస్తీ తిరుగుతున్నవని ధృవపడని వార్తలవల్ల తెలుస్తున్నది.

ఉత్తర త్రిపుర మొన్న అజ్ఞాత మిజోలు ఒక గ్రామంపై దాడిజరపగా, ఒక దుకాణం దాడుల మరణ దాడు. మరికొందరికి గాయాలు తగిలినవి. ఈ దుండగులు దోపిడీ తరువాత బంగ్లాదేశ్‌కు పారిపోయారు.

మేజిస్ట్రేటు హత్య

(1 వ పేజీ తరువాయి)

కత్తితో పొడిచి పారిపోతున్న నిందితులు పోలీసులు తరిమి పట్టుకొని. వారిని నిర్బంధించినట్లు ఇక్కడి పోలీసు ఉన్నతాధికార వర్గాలవారిద్వారా తెలియవచ్చింది. మిగతా వివరాలు ఈ సాయంత్రానికి ఇక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి అందగల వని భావించబడుతున్నది

తణుకులోని రెండవ అదనపు జూడిషియల్ మేజిస్ట్రేట్ శ్రీ మార్కండేయులు కత్తిపోట్లకు గురిఅయిన సంఘటన గురించి పశ్చిమ గోదావరిజిల్లా అధికారులు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. భగవాన్ దాస్‌కు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ గోపాలరావు ఎక్కోటకు సంక్షిప్తంగా తెలియచేసినట్టు చెప్పబడుతున్నది

తణుకులో మేజిస్ట్రేటును కత్తితో పొడిచిన సంఘటనపై ఉన్నత స్థాయిలో దర్యాప్తు జరపాలని రాష్ట్ర పోలీసు కొత్త క్రైమ్ విభాగం అధికారులను కూడ ఆదేశించినట్టు పోలీసు ఇన్సుపెక్టరు జనరల్ శ్రీ అబ్దుల్ వహాబ్ నేటిరాత్రి ఇక్కడ విలేకరులకు చెప్పారు.

పోలీసు అధికారులు విషయాల బృందం తణుకు బయలుదేరివెళ్ళినట్టు ఆయన తెలిపారు

మార్కండేయులు తెనాలి తాలూకా ఈపూరు గ్రామానికి చెందినవారు.

నేడు ఈ అమానుషత్వానికి పాల్పడిన వ్యక్తి రెండు నెలల క్రితం ఒక వ్యక్తిని కత్తితో పొడిచినట్టు. కొంచెం రోజుల క్రితం ఎలుపేటు పిల్లాడు దాడిచేయగా మేజిస్ట్రేటు శ్రీ మార్కండేయులు, కొట్టివేశారు వారి నాదించడానికిగాను ఈ వ్యక్తి దాడుకు ఒకి దిగాడట

ఎక్కువగోదావరి జిల్లా, కలెక్టర్. పోలీసు సూపరింటెండెంట్ శ్రీ మార్కండేయులు లౌకిక కార్యాన్ని శవ వరీక్ష అనంతరం తమవికి పంపే ఏర్పాటు చేశారు.

పాగళ్లపల్లి అడవులలో ఇద్దరు నక్సలైట్స్ అరెస్టు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, జనవరి 6 — పులస్త్య, వర్గీయ దళమన్న దళానికి చెందిన దుర్బాక లక్ష్మయ్య అనే లక్ష్మన్నను, కీనర గోపన్న అనే పీరన్నను పోలీసు డివ్యూటీ సూపరింటెండెంటు శ్రీ కె. సీలంరెడ్డి, శ్రీ కె. వెంకటేశ్వరరావు (సర్కిల్ ఇన్‌స్పెక్టర్) శ్రీ శ్రీహరి (సబ్-ఇన్‌స్పెక్టర్) గత నెల 23 న పాగళ్లపల్లి అడవి ప్రాంతంలో జరిపిన దాడిలో అరెస్టుచేశారు

వారి వద్ద నుంచి రెండు ఎస్ బి. ఎం. ఎల్. తుపాకులను స్వాధీనంచేసుకున్నారు. ఆ ఇద్దరిని న్యాయస్థానం ఎదుట ఉంచగా వారిని న్యాయస్థానం ఎదుట ఉంచగా వారిని న్యాయస్థానం ఎదుట ఉంచగా వార

గ్రామాలలో పరిశ్రమల స్థాపనకు దీక్షతో కృషి

పట్టభద్రులకు నగరం కళాశాలలో జస్టిస్ ఆవుల సాంబశివరావు హితవు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రేపల్లె జనవరి 7— మొన్న గుంటూరు జిల్లా నగరంలోని శ్రీ వెలగపూడి రామకృష్ణ మెమోరియల్ కాలేజీలో ఎల్లపట్టభద్రులకు మొదటి పట్ట ప్రదాన సభ జరిగినది.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఆవుల సాంబశివరావు స్నాతకోపన్యాసం చేస్తూ విద్యార్థులు వారి పట్టతో ప్రకారం డిగ్రీలను పొంది ఉద్యోగాల కోసం కాస్త అర్రిగేటట్టుటరగడం మాని గ్రామాలలో చిన్న పరిశ్రమలను నెలకొల్పవలెనని హితవు పలికారు.

కళాశాలలోని వృత్తివిద్యకుప్రాముఖ్యతను ఇవ్వవలెనని విద్యుద్యోగ సమస్యను పరిష్కరింపవలెనంటే రాష్ట్రం పారిశ్రామికంగా ముందంజ వేయవలెనని ఆయన చెప్పారు.

విద్యార్థులు తమవిద్యపూర్తవగానే గ్రామీణ పరిసరాలకు చేరుతున్నారని, అందువలన సమస్యలు తీరకపోగా ఇంకా ఎక్కువవుతున్నాయని ఆయన అన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో తమ వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవలెనని జస్టిస్ సాంబశివరావు అభిలాషించారు.

కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ కె ఉమామహేశ్వర్ విశ్వవిద్యాలయం తరపున పట్టభద్రులకు పట్టాలను ప్రదానంచేశారు.

ఉత్సవానికి జస్టిస్ గొల్లపూడి వెంకటరామశాస్త్రి, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్స్ శ్రీ వి. రామచంద్రన్ ప్రభృతులు పాల్గొన్నారు.

విద్యార్థి సంఘం

